128019001

మనము ఎక్కడికి వెళ్లినప్పటికిని, ఏ కాలములో వుండినప్పటికిని, ఏ దేశము వెళ్ళినప్పటికిని ఈ ప్రపంచమును వదలి వుండుటకు వీలు కాదు. చంద్రమండలమునకు పోయినప్పటికిని ఆయా ద్రవ్యములను ఇక్కడనుంచే తీసుకుని పోతున్నారు. కనుక మన జీవిత మంతయు పంచభూత సమ్మిళితమైన స్వరూపమే. ఇందులో ఏ ఒక్కటి లేక పోయినప్పటికి మానవత్వము పూర్ణత్వము పొందలేదు. ఆ ప్రకాశమే ప్రేమ తత్త్వము. ప్రతి మానవుడు క్రోధము లేకుండా వుండవచ్చు. ద్వేషము లేకుండా వుండవచ్చు. ఆశలు లేకుండా వుండవచ్చు. అభిమానము లేకుండా వుండవచ్చు. కాని ప్రేమ లేకుండా మాత్రము మానవుడు జగత్తులో వుండుటకు వీలు లేదు. ప్రేమయే మానవుని యొక్క ప్రాణము. ఈ ప్రేమను అనేక విధములుగా వుపయోగించుకుంటున్నాము. తల్లి బిడ్డల ప్రేమను వాత్సల్యమంటున్నాము. భార్యాభర్తల ప్రేమను మోహమంటున్నాము. బంధువుల మిత్రుల ప్రేమను అనురాగమంటున్నాము. పదార్థముల ప్రేమను ఇచ్ఛ అనుకుంటున్నాము. పరమాత్మునిపై ప్రేమను భక్తి అంటున్నాము. అన్నింటి యందు ప్రేమ ప్రధానమైన శక్తి. ప్రేమ ఒక్కటే. 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి'. వున్నది ఒక్కటే సత్యము అదే ప్రేమ. ఆ ప్రేమను మనము పొందాలనుకుంటే మనము యే విధమైన మార్గము అనుసరించాలి. ఇదియే ప్రకాశము. Light. లైటు మనము పొందాలంటే ఏది ఆధారము. బల్బు దీనికి ఆధారము. బల్బులో వచ్చు ఈ ప్రకాశము చేరాలనుకుంటే వైరు ఆధారము. ఈ వైరు బల్బు రెండూ వుండినంత మాత్రమున ప్రకాశము లభించదు. ఆ వైరులో కరెంటు కూడా వుండాలి. కరెంటు వైరులో చేరి బల్బులో ప్రవేశించినప్పుడు ఈ బల్బు లైటు అనే ప్రకాశమునందిస్తుంది. అదే విధముగనే ఈ కరెంటే ట్రూత్. ఈ యొక్క వైరు ధర్మము. శాంతి అనేది బల్బు. ప్రకాశమే ప్రేమ. సత్యమనే కరెంటు ధర్మమనే వైరు ద్వారా శాంతి అనే బల్బులో చేరితే ప్రేమ అనే ప్రకాశము లభిస్తుంది. కనుక ఈ ప్రేమ అనే ప్రకాశము మనము పొందాలనుకుంటే సత్య ధర్మ శాంతి ఈ మూడింటిని మనం చేర్చినప్పుడే ప్రేమ అనే ప్రకాశము మనలో ఆవిర్భవిస్తుంది.

ఇంతకూ సత్యమంటే ఏమిటి? ఈ సత్యమందు, ధర్మమందు, శాంతి యందు ప్రేమ ఒక్కటిగానే వుంటున్నది. ఈ ప్రేమ వచనములో చేరినప్పుడు సత్యముగా మారుతుంది. ఈ ప్రేమ కర్మలందు ప్రవేశించినప్పుడు ధర్మముగా మారుతుంది. ఈ ప్రేమ తలంపులలో చేరినప్పుడు శాంతిగా రూపొందుతుంది. కనుక ప్రేమ లేని సత్యము, ప్రేమ లేని ధర్మము, ప్రేమ లేని శాంతి జగత్తులో కానరాదు. కనుక సత్యము, ధర్మము, శాంతి ప్రేమపైన ఆధారపడి వుంటున్నవి. ప్రేమ మార్పు చెందే వస్తువు కాదు. ప్రేమ

పరమాత్మ తత్వము పొందినటు వంటిది. ఈ జగత్తునందు అనేక దృశ్యములు చూస్తున్నాము మనము. చూచినదానిని చూడటానికి మనము యేమాత్రము అంగీకరించము. ఈ ప్రపంచము ఒక న్యూస్ పేపరు వంటిది. To day newspaper tomorrow waste paper. ఈనాడు జగత్తును చూచాము. ఈ జగత్తులో వుండిన సర్వభోగములు సర్వ ఆనందములు అనుభవిస్తున్నాము. కానీ ఎన్ని అనుభవించినా కూడను యింకా అనుభవించాలి యింకా అనుభవించాలి అని ఆశిస్తున్నాము. ఈ desire ఎలాంటిదంటే waste paper ను తిరిగి చదివేదానికి ప్రయత్నించినట్లుగా వుంటుంది. waste paper లాగే తిరిగి చదవటం యిదంతా time waste life waste అయిపోతుంది. న్యూస్ పేపరు చదవాలి. న్యూస్ కావాలి. మానవుడు యీ న్యూస్ ను ఆశిస్తున్నాడు. అమెరికాలో ఏమి జరుగుతున్నదని ఆశిస్తున్నాడు. రష్యాలో ఏమి జరుగుతున్నది? రాకెట్లులో ఏమి జరుగుతున్నది. అని విచారణ చేయటానికి ప్రయత్నిస్తున్నాడు. ఏఏ దేశములలో యేమేమి జరుగుతున్నది ఆ సర్వదేశముల యొక్క న్యూస్ ను తాను విచారించటానికి ఆనందంగా వుప్పొంగుతున్నాడు. అన్నింటినుండి న్యూస్ తాను collect చేసుకుంటున్నాడు కాని తననుండి ఏమి వస్తుందని తాను తెలుసుకోటం లేదు. అన్నివైపుల న్యూస్ వస్తుండాది. తన లోపలనుండి న్యూసన్న వస్తున్నది. మననుండి వచ్చే న్యూస్ అదే నిజమైనటువంటిది.

(2) దీనినే conscience అంటారు. చిత్ అంటారు. ఈ చిత్ నాయందే వుంటున్నది. కాని ఆ చిత్ ను చెత్తగా మార్చుకుంటున్నాం మనము. చిత్ ను సత్ గా మార్చుకోవాలి. సత్ ను ఆనందముగా మార్చుకోవాలి. అదే సత్ చిత్ ఆనందము. ప్రతి మానవుడు ఆనందము కావాలని ఆశిస్తాడు. ఈ ఆనందము ఎక్కడ వున్నది. ఒక వస్తువులో వుందా లేక ఒక విషయములో వుందా? లేదు. విషయములో ఆనందము వుంటే నిరంతరము విషయాల్ని చింతించుకుంటూ వుండవచ్చును. వస్తువులలో ఆనందము వుంటుంటే ఎన్నివస్తువులనైనా సంపాదించే కోటీశ్వరులు లోకములో వుంటున్నారు. ఒక వ్యక్తిలో ఆనందము వుంటే నిజంగా కావలసినంత మందిని friendship చేసుకోవచ్చు. ఈ ఆనందము వస్తువులలో లేదు. ఈ ఆనందము వ్యక్తులలో లేదు. ఈ ఆనందము విషయములో లేదు. అంతా మనలో వుంటున్నది. మనలో వున్న ఆనందమునే వ్యక్తులపైన, విషయముపైన, వస్తువులపైన ప్రదర్శించుకొని అద్దములో చూసుకున్న ప్రతిబింబముగా మనము అనుభవిస్తున్నాము. ఇది కేవలము అజ్ఞానము యొక్క చేష్టలు. ఒక కుక్కకు యేమీ పనిలేదు. ఆకలి వేసింది. అటూ యిటూ తిరుగుతూ వున్నది. ఎక్కడో ఒక చోట ఎముక చిక్కింది. ఎముక చిక్కిందని ఆనందించింది ఆకుక్క. ఆకలవటం చేత పైపైన నాకుతూ పోయింది. ఏమీ సారం కనుపించలేదు. గట్టిగా కొరికింది ఎముకను. అప్పుడు ఆ ఎముక యొక్క చిన్న చిన్న ముక్క కుక్క gums కు గుచ్చుకుంది. అప్పుడు ఆ gums నుండి రక్తము కారుతూ వచ్చింది కుక్కకు. ఆ కారిన రక్తము bone పైన పడింది. ఆ bone పైన పడిన రక్తమును యీ కుక్క త్రాగుతూ యీ

రక్తము bone నుండి వచ్చినదని ఆనందిస్తుంది. కానీ ఆ blood bone నుండి రాలేదు. తన blood తాను బయట నుండి వచ్చిందని అనుభవిస్తున్నది. ఈనాటి మానవుడు కూడను అంతే. తన ఆనందమును వస్తువులపైన, వ్యక్తులపైన, విషయములపైన ప్రకటించి ఈ వస్తువు ద్వారా నాకానందము కలిగింది, వ్యక్తి ద్వారా నాకానందము కలిగింది అని మూర్ఖముగా అజ్ఞానియై ఇదే ఆనందముగా అనుభవిస్తున్నాడు. మన యొక్క ఆనందము మన యందే వుంటున్నదిగాని బయటనుండి లభించటం లేదు. ఈ విధమైన సత్యాన్ని మనం గుర్తించినప్పుడే మానవత్వము సార్థకమవుతుంది. ఎంతకాలమైనా బయట ప్రపంచములో పల ఆనందము వెతుకుతూ పోతే నిజమైన ఆనందము లభించదు. ఐహిక ప్రపంచములో ఆనందము వుంది కానీ తాత్కాలికమైన ఆనందము. ఇప్పుడు మనకు ఆకలేస్తున్నది. ఈ ఆకలయ్యే సమయములో canteen కి పోయి రెండు చపాతీలు తిన్నాము. అప్పుడు ఆకలి తీరింది. ఆనందము వచ్చింది. ఈ ఆనందము ఎంతసేపు తిరిగి రెండు గంటలు పోతూనే తిరిగి ఆకలి ప్రారంభమవుతుంది. తిరిగి నీవు canteen కు పోవాలి. ఈ ఆనందమనేది తాత్కాలికమైనది. అందువలననే శంకరుల వారు "మాకురు ధన జన యవ్వన గర్వం హరతి నిమేషా కాలాస్సర్వం' ధనము, యవ్వనము, సంతోషము వచ్చిన్న మెరుపువలె ఒక్క క్షణములో పోయే ఆనందములు ఇవి. ఈ flash ఎంత bright గా వచ్చిందో మరుక్షణకు అంత darkness ఆవరిస్తుంది.

ఈ ప్రపంచమంతయు reflection, reaction, resound. మనము యేవిధమైన ప్రవర్తనతో జీవితాన్ని గడుపుతామో దాని result మనం అందుకోవలసి వస్తుంది. కనుక విద్యార్థులు నడుచుకోవలసిన నడత మంచిదిగా వుంటుండాలి. ఈ నడత వల్లనే మనకు సుఖసంతోషములు లభిస్తాయి. ఈ నడత వలనే మనకు దుఃఖములు విచారములు సంభవిస్తున్నాయి. మన నడత మంచిదిగా వుంటేనే ఆనందము వెతుకనక్కరలేదు. అదే మనలను వెతుక్కుంటూ వస్తుంది. నీ నడత చెడ్డదిగా వుంటే తాత్కాలికముగా అది తృప్తి నిచ్చునేగాని దాని result ముందు వుంటున్నది. దీనినే morality అన్నారు. దీనినే చిత్తము అన్నారు. ఈ చిత్తమునే నీతి అన్నారు. నీతి మన నడతను చూపును. నీతి నతి శబ్దము నుండి వచ్చినది. ఈ నీతికి పవిత్రస్వరూపము. ఈ పవిత్రత యనేది సర్వులయందు వుంటోంది. రోమ్ దేశములో ఇటాలియన్ భాషలో క్రిస్టియన్ మతము రాక పూర్వము యీ పవిత్రత అనేది వారెరుగరు. ఈ రోమ్ దేశములో క్రిస్టియన్ మతం ప్రారంభమైన పుట్టినుండి ఇక్కడ పెర్సోనా అనే పదము ప్రారంభమైంది. పర్సోనా అనే పదమునకు పవిత్రత అని అర్థము. ఈ పవిత్రత యనే అర్థమేగాక దీనికి దైవాంశసంభూతమని కూడా అర్థము. ఈ పర్సోనా అనే పదము ఇంగ్లీషులో పర్సన్ గా మారిపోయింది. person అనగా కేవలం ఒడ్డు పొడుగు లావు కాదు. ఇదే personality అంటారు. దేహము యొక్క అందచందాలు కాదు గుణము యొక్క అందచందాలే personality. ఈ ఇంగ్లీషులోనుంచి వచ్చినదే సంస్కృతములో పురుషత్వమని పేరు. పురుష

ప్రధానంగా నడతను సరియైన రీతిలో అదుపులో పెట్టుకోటం. You are master not slave అనే స్థితికి రావాలి. ఈ senses అంతా control చేసినప్పుడే నీవు master అవుతావు. నీవు sensesకు స్వాధీనమై పోతే you are a slave. senses మన servants. ఈ servantను మన control లో పెట్టుకోవాలి. మనం servant control లోకి పోకూడదు.

ఇంకొక చిన్న ఉదాహరణము రామాయణములో. కైకకు servant మంథర. కానీ కైక తన్నను పాటించినంత వరకు ఆ servantకు గౌరవము ఈ రాణీ కైకకు గౌరవము. ఎప్పుడు మంథర దుర్బుద్ధి మాటలు విని ఆ master అయిన కైక పెడమార్గం పట్టిందో అప్పటినుండి కైక పేరు కూడా చెడిపోయింది. మనం ఆనాడు ఎప్పటికైనా సరే servantsను అనుసరించటం అంటే, కొన్నింటిలో అనుసరించవలసి వస్తే పవిత్రమైన విషయంలో మాత్రం masterగానే వుంటుండాలి. ఒక లిమిట్ వుండాలి. లిమిట్ దాటి పోతే ప్రమాదం. మన bodyలో temperature 98.4°F వుండాలి. కానీ 99°F temperature వస్తే మంచిది కాదు. అప్పుడే వ్యాధి ప్రారంభమవుతుంది. మన bodyలో blood pressure 120/80 perfect normal. కానీ 90 వస్తే heart problem ప్రారంభమవుతుంది. మన eye ball ఎంతలైటు చూడగలదో అంతే చూడగలదు. ఎక్కువ లైట్ చూస్తే కంటిలో రెటీనా burn అయిపోతుంది. మన చెవిలోవున్న drum కూడా ఎంత శబ్దమో అంతే వినగలదు. దాని హద్దు మీరిపోతే eardrum పాడైపోతుంది. కాబట్టి మానవుని జీవితమంతా కేవలము ఒక limited company. ఈ limit దాటితే అనర్థాలను పొందవలసి వస్తుంది. ప్రతిదానికి ఒక హద్దు వుంది. నాకు full freedom కావాలి అంటావా ఆ freedom వుండాలి. కానీ ఎంతవరకో అంతవరకే వుండాలి. The end of wisdom is freedom The end of culture is perfection. The end of knowledge is Love. ఇవన్నీ మనము ఈ బాల్యములోనే కొంతవరకు సరియైన అదుపులో పెట్టుకుంటూ రావాలి.

Life ఒక Long journey. ఈ long journey లోపల మనం desiresను కొంత అదుపులో పెట్టుకుంటూ పోవాలి. Railway department లో మీరు చూసే వుంటారు Less luggage more comfort. make travel a pleasure. మన Long journeyలో ఈ desires అన్నీ లగేజీ. లగేజీ ఎక్కువగా వుండటం వలన మనకే మాత్రం సుఖము వుండదు ప్రయాణంలో. కనుక ఈ లగేజీని తక్కువ చేసుకోటమే వేదాంత పరిభాషయందు వైరాగ్యము అన్నారు. వైరాగ్యమనగా ఇల్లు వాకిలి ఆలుబిడ్డలు అన్నీ విడిచి అడవికి పొమ్మని కాదు. లగేజీ వైరాగ్యమన్నారు. ఆశలు వుండవలెనంటే. కానీ ఆ desires కూడా ఎంతవరకో అంతవరకే. ఈ విధంగా వున్నప్పుడే మనం ఏదైనా సాధించగలము.

పిల్లలు మీరు చదివేవారు. మీరు విద్యార్థులు కాని విషయార్థులు కారు. మీరు విద్యార్థులుగా వున్నపుడు విషయాలలో ప్రవేశించ కూడదు. కనుక విద్యను పూర్తిగా అభ్యసించు. నీ తరగతిలో నీవు చక్కని మార్కులతో ఉత్తీర్ణుడు కావాలి. unnecessary thoughts కు తావు ఇవ్వకు. ఈ thoughts లోపల ప్రవేశించేటప్పటికి ఆ thoughts action లోకి ప్రవేశిస్తాయి. Action లో ప్రవేశించేటప్పటికి హృదయంలో ముద్ర పడిపోతుంది. ఈ print ఎప్పుడైతే పడిపోతుందో అది చెడ్డగాని మంచిగాని దానికి విలువ ఎక్కువైపోతుంది. ఒక small example.

ఈ తెల్లంత pure white paper మీకు ఇచ్చాను. pure white కాని ఆ పేపరును నీవు మడతలు పెట్టి తీసుకువెళ్ళి table పైన పెట్టి weight పెడతావు. దాన్ని అంత లక్ష్యము చేయవు. నీకు ఒక నూరు రూపాయల నోటు dirty గా వుంటున్నది. ఆ నోటు నీకిస్తే గోద్రెజ్ లో పెట్టి లాక్ చేస్తావు. ఈ తెల్లంత pure white paper కు నీవు విలువ ఇవ్వటం లేదుగాని ఆ నూరు రూపాయల నోటుకు ఎందుకు విలువ ఇస్తున్నావు. దానిపై గవర్నమెంటు రిజర్వుబ్యాంకు మొహరు వుంది. ఆ మొహరు వుండేటప్పటికి దానికి విలువ ఎక్కువైపోయింది. ఒక land గాని house గాని రిజిష్టరు చేసిన పత్రం వుంటుంది దానిపైన stamp వుంటే దానిని భద్రము చేసి పెడతావు. మన హృదయములోపల సత్యమనే మొహరు పడాలి. ధర్మమనే మొహరు పడాలి. ప్రేమ అనే మొహరు పడాలి. అప్పుడే దానికి గొప్పవిలువ వస్తుంది. కనుక పిల్లలు సత్యము పలకటానికి తగిన స్థితిలో వుండాలి. సత్యమనేది పదమునకు ప్రాణము. 'మాటకు ప్రాణము సత్యమే' ఈ truth అనేది లేకపోతే ఈ ప్రపంచములో ఇది dead body. మన world కు truth life. కోటకు ప్రాణము సైన్యము. సైన్యము లేక అది fort కాదు. దానికి భద్రమే వుండదు. నోటుకు ప్రాణము [illegible] నోటు చూసామంటే signature లేకపోతే ఆ నోటు లేశమాత్రం పనికిరాదు. signature లేక నోటుకు విలువ లేదు. సైన్యము లేక కోట భద్రము కాదు. సత్యము లేక మాటకు మర్యాద లేదు. అసత్యము చెప్పకూడదు. కనుక మన మాటను చాలా careful గా చూసుకోవాలి. ఒకవేళ సత్యము చెప్పకపోయినా పరవాలేదు అసత్యము చెప్పకూడదు. సత్యము వద్దు అసత్యము వద్దు వూరికే వుండు. 'సత్యంవద ధర్మంచర' అది భారతీయ సంస్కృతి యొక్క ప్రధాన సూత్రము. ఈ culture అంటే ఏమిటి. simple గా చెప్పాలంటే way of life is culture. మన యొక్క నడతనే మన culture. మన ఆచారమే మన culture. నైతిక విలువ లేకపోతే culture లేదు. కనుక విద్యార్థులు మొట్టమొదట 'మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ, అతిథి దేవో భవ' ఈ రకమైన సంస్కృతిలో మొట్టమొదట తల్లితండ్రులకు తగిన కృతజ్ఞతను ఇచ్చి, వారిని ప్రసన్నులను గావించాలి.

మీకు తెలుసు హిందీ poet ప్రేమచంద్. ఈ ప్రేమ చంద్ కు ఇద్దరు కొడుకులు.

వారిద్దరు అలహాబాద్‌లో చదువుతున్నారు. ప్రేమ్‌చంద్ అతని భార్య నైనిటాల్ పోవాలని రైల్లో ప్రయాణమై
పోతున్నారు. అప్పుడు కుమారులకు మేము నైనిటాల్ విశ్రాంతికై పోతున్నాం మీరు స్టేషన్‌లో వచ్చి meet
చేయండని ఉత్తరం వ్రాసారు. వారు అక్కడకు పోయేటప్పటికి ఫలాని దినము ఫలాని గంటకు స్టేషనులో
వచ్చి చేరారు. తల్లి తండ్రులు చాలా ఆనందించారు. పెద్ద కుమారుడు నమస్తే మాతాజీ నమస్తే పితాజీ
అన్నాడు. రెండవ కుమారుడు pant జేబులో చేతులు పెట్టుకున్నాడు. How are you father
How are you mummy. అన్నాడు. ఈ ప్రేమ్‌చంద్‌కు లోపల చాలా బాధపడ్డాడు. సరే కొంచెము
సేపు మాట్లాడినారు. ఈ లోపల bell కొట్టారు. Train start అయింది. ఈ train కదిలేసరికి
తండ్రి చెబుతున్నాడు మంచిగా చదవండి మంచి మార్కులతో పాసుకండి. బుద్ధిగా వుండండి
అని చెప్పాడు. తల్లి వారిని ముద్దాడి నాయనా బాగా చదువుకోండి మంచి పేరు తెచ్చుకోండి అని చెప్పింది.
మెల్లమెల్లగా train కదిలిపోతున్నది. ఈ పెద్ద కుమారుడు చేతులు జోడించుకొని నమస్కారం చేస్తూ
నిల్చున్నాడు. ప్లాట్‌ఫారంపైన. రెండవ కుమారుడు కర్చీఫ్ తీసుకున్నాడు ఇట్లా వూపుతూ వున్నాడు. ఇది
చూసాడు ప్రేమ్‌చంద్. రైలు స్టేషను దాటిపోయింది. bed వేసుకున్నాడు. చాలా అశాంతిగా వున్నాడు. భార్యతో
చెప్తున్నాడు. చూశావా చిన్నవాడు నాకు నమస్కారము చేయలేదు. అప్పుడు ఆమె చెప్పింది 'పాపం ఏదో
చిన్నవాడు మరచిపోయినాడు పరవాలేదు లెండి' అంది. మరి కొంత సేపు పోయిన తరువాత పండుకున్న
వాడు మరల లేచాడు. చూశావా చిన్నవాడు నాకు నమస్కారం చేయలేదు! 'సరే ఎందుకు లెండి మీరు ఆ
క్షమించండి పాపం' అంది. మరి కొంచెం సేపు పోయిన తరువాత 'చూస్తివా చిన్న కుమారుడు నాకు నమ
స్కారం చేయలేదు' అన్నాడు. 'మీరు కవులు కాబట్టి మనసు చెడిపోయి వుంటుంది. చేయకపోతే యేమి
నష్టం వస్తుంది' అని కొంచెం గట్టిగా చెప్పింది. ఈ చిన్న విషయానికి ఎందుకింత యోచన చెయ్యాలి.
మీరు మరచిపోకూడదా అని చెప్పింది. అప్పుడాయన చెప్పాడు ఇది మరచిపోవలసిన విషయము
కాదు. It is not good for him. ఇది నాకు చాలా బాధగా వుంది. వాని భవిష్యత్తు బాగా వుండాలని
నేను ఇంత బాధపడుతున్నాను. ఎందుకంటే ఈ బాల్యములో వినయము లేకపోతే వాడు అందరికి
తలలు వంచవలసి వస్తుంది' అన్నాడు. అతను చెప్పినట్టుగానే కొంతకాలమయ్యేటప్పటికి పెద్దకుమా
రుడు లండను పోయి Bar at Law అయ్యాడు. అలహాబాద్ హైకోర్టులో జడ్జి అయ్యాడు. ఈ రెండవ
కుమారుడు అన్నింటిలో మాత్రం ఫెయిలౌతూ ఈ అలహాబాద్ హైకోర్టులో క్లార్కుగా తయారయ్యాడు. ఈ జడ్జి
కి అందరు పోయి నమస్కారము చేస్తున్నారు. ఈ క్లర్కు వచ్చిన వారికంతా నమస్కారము చేస్తున్నారు.
తండ్రికి తలవంచిన కుమారునికి అందరూ తలలు వంచుతున్నారు. తండ్రికి తలవంచని కుమారు
కు అందరికీ తలవంచుతున్నాడు. కనుక విద్యార్థులు ఈ సత్యాన్ని మొట్టమొదట గుర్తించి తల్లి తండ్రు

లను గౌరవించాలి. కని పెంచి పెద్ద చేసి రక్తమిచ్చి అన్నమిచ్చి అన్నివిధాలా పోషించే తల్లిదండ్రులను గౌరవించినప్పుడు యింక వానికి యేమి చేయగలరు. ఇది కేవలము ఒక artificial action. అది మంచిది కాదు. art is outside. heart is inside. ఈ art అంతా heart నుండి వచ్చింది. art must come from the heart. అన్నీ heart నుండి వచ్చినవే. కనుక heart ని follow చెయ్యి.

Fallow the Master, Face the Devil; Fight to the end; Finish the Game. ఇది నిజమైన మానవత్వానికి రాజ బాట. సంస్కారము లేని చదువు చదువు కాదు.

చదివి వ్రాయ నేర్చిన వారందరు విద్వాంసులేనా
కాలేజీ డిగ్రీలను పొంద విద్వాంసుడగునా
సుజ్ఞానము సుకృతి లేక విద్యలు నవిద్యలగునా
బ్రతుకుటకే విద్యలన్న బ్రతుకుటలేదే పశుపక్షులు.

కనుక యీ సుజ్ఞానమును సుకృతిని మనము పెంచుకోవాలి. మనము ideal boys గ తయారు కావాలి. నేటి విద్యలన్నీ నిరాధారమైన విద్యలే.

నేటి విద్య తెలివి తేటలనే పెంచు
కొంచెమైన సుగుణము పెంచబోదు
తెలివి తేటలుండి సుగుణము లేకున్నచో
ఫలమదేమి దాని విలువ ఏమి?

The end of Education is Character. 3/4 character is Life. కనుక మీరు మొట్టమొదటి చదువుతో బాటు సంస్కారమును పెంచుకుంటూ పోవాలి. powerful గా వుంటున్నది కరెంటు. అది positive. without negative useless. positive మంచి condition లో వుంది. కరెంటు రాదు. useless. negative and positive రెండూ చేరితేనే useful గా వుంటుంది.

నీ యొక్క శక్తి సుగుణములు, దైవానుగ్రహము రెండు చేరినప్పటికి ప్రజ్వలిత బ్రహ్మైవ భవతి. రెండూ కలసి ఒకటిగా మారిపోతుంది. మీరు ప్రతి విషయంలో రెండింటిని ఏకం చెయ్యాలి. జీవితములోనే యీ రెండు ఏకమై పోతున్నాయి. చాలా మంది డాక్టర్లున్నారు. మన దేహములో మన అంగములన్నీ రెండు రెండు భాగములుగా వచ్చి చేరిపోతున్నాయి. ఈ ప్రపంచములో రెండూ వుంటున్నాయి. ఇదే దైవత్వము. positive and negative రెండూ వుంటున్నాయి. ఈ జగత్తును మనము మార్చుటానికి వీలుపడదు. మనము జగత్తులో జగత్తును అనుసరిస్తూ మనలో వున్న జగత్తును మేల్కొపాలి. కాబట్టి అదే ఈ జగత్తు యొక్క reflection of inner being. లోపల వున్నదానినే మనము బయట

reflectionగా చూస్తున్నాము. reflection, reaction, resound. ఒక పెద్దదైన కొండ దగ్గరకు పోయి మీరు అరిస్తే అదికూడా echo అవుతుంది. reaction. అద్దము ముందు పోయి నమస్కారమంటే ప్రతిబింబము కూడా నమస్కారము అంటుంది. ఈ reflection, reaction, resound నీడ గాని you are real. Reflection, reaction, resound temporary. You are permanent. దీనిని గుర్తించుటకు ప్రయత్నించు. నీవు దైవత్వంలో ఏకం కావాలి. నీవే దైవం. God is not separate from you. You are also God. ఆవిధంగా నీవు వుంటే నీవు అన్ని విధాలా వృత్తిర్లద్దై పోతావు. అదే will power. అదే ఆత్మశక్తి. ఈ ఆత్మశక్తిని మనము సంపాదించుకోటానికి ప్రయత్నించాలి. నీవు తాత్కాలికమైన కోరికలు నెరవేర్చుకొనే కోసమని bumps jumps, bumps jumps చేసి కష్టపడాలి మన జీవితమును గడపకూడదు. ఈ frog కేమి ప్రయోజనం. lotus పైనే వుంటుంది. కానీ ఆ lotusలో వున్న honey తీసుకోలేదు. కేవలం పురుగులను మాత్రమే తింటుంది. కానీ bees దూరంనుండి వచ్చి ఆ lotus లోవున్న మకరందాన్ని తీసుకుంటాయి. ఆవులున్నాయి. వాటిలో రక్తం తోటున్న పాలువుంటాయి. ఆ milk వచ్చేచోట చిక్కు వుంటాయి. ఆ చిక్కు పాలు త్రాగవు రక్తాన్ని మాత్రమే త్రాగుతాయి. కానీ తన దూడ మాత్రమే పాలు త్రాగుతుంది. దీని వలన ఆ calf తల్లికి చాలా దగ్గరగా వుంటుంది. మిగిలిన వాటిని దగ్గరకు చేరనీయదు. కానీ తన calfనే చేరుస్తుంది. అదే రీతిగా మనము దైవాన్ని పొందాలంటే దైవము స్వంతము వారుగా మనము రూపొందాలి. అప్పుడే జ్ఞానామృతమనే క్షీరాన్ని మనం గ్రోలవచ్చు. own calf గా కావాలి. అదే బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి. తాను తానుగా వుండాలి. ఇవన్నీ కూడా ఒక్క ప్రేమ తత్త్వము తోనే మనకు లభ్యమవుతుంది. ఈ ప్రేమ లేక జీవితము లేదు. ప్రేమ వున్నదని ఇష్టము వచ్చినట్లుగా ప్రవేశపెట్టకూడదు. సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టాలి. వక్రమార్గములో ప్రవేశపెట్టకూడదు. ఈ బాటలో పోయినామంటే మనం ఆనందంగా జీవితమంతా happy life peaceful life enjoy చేయవచ్చు. దీనితో బాటు ప్రకృతి విద్యలు కూడా మనం అభ్యసించాలి. ఈ విద్యలో కూడా చక్కగా ఉత్తీర్ణులు కావాలి. మీకు అన్ని అనుకూలాలు యిక్కడ వుంటున్నాయి. తిండికి తక్కువ లేదు. విశ్రాంతికి తక్కువ లేదు. అనుకూలాలకు తక్కువ లేదు. అన్ని విధాలా అనుకూలంగా వున్నప్పుడు మీరు యీ సరియైన జీవితాన్ని అభివృద్ధి పరచుకోలేక పోతే అనేక కష్టాలతో కూడిన సమయాల్లో యేరీతిగా యింద్రియములను నిగ్రహించుకోగలరు? బయట ప్రపంచములో ఒక్క క్షణమైనా శాంతి లేదు. ఏదో అనుకుంటూ వుంటారు. I am happy. I am happy అని only artificialగా act చేస్తూ వుంటారు. no no పెదిమలతో happy అంటున్నారు. హృదయంలో happy లేదు. ఇక్కడ వున్న పిల్లలు హృదయంలో happyగా వున్నారు. happiness lies in union with God. అప్పుడే అది ప్రేమతత్త్వంగా రూపొందుతుంది.